102168

THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ.

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు.	27-00
అర్ధ సంవత్సరానికి	,,	14-00
8 నెలలకు	,,	7-00
విడికాపీ	7	పైసలు
ఆదివారం సంచిక	10	,,

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

నాగ విద్రోహుల గొంతెమ్మకోర్కె

వాషింగ్టన్, ఫిబ్రవరి 28.

శాంతి సంఘ శాఖాప్రతిపాదనలను అజ్ఞాత సాయుధవాగా విద్రోహుల రాజకీయ విభాగం ఆమోదించినప్పటికీ, వారి సైనికవిభాగం యిం శాఖ ప్రతిపాదనలను ఆమోదించలేదనీ, భారతదేశముతో సంబంధము లేకుండా స్వయం ప్రతిపత్తితో ప్రత్యేకనాగరాష్ట్రం కావలెనే వారి దమ్ము నవారు ఇంకా విరమించలేదని తెలుస్తున్నది. రెండు మూడు వారాల లోపున అజ్ఞాత నాగవిద్రోహుల "ప్రభుత్వం" రహస్య సమాలోచనలు జరిపి ఈ ప్రతిపాదనలను చర్చించగలరట.

సంపుటి 18 సంచిక 58 • హైదరాబాదు 1 మార్చి, 1965 సోమవారం 4 పేజీలు 7 పైసలు • స్థాపితం: 1926 రి. నెం. H 92

బడ్జెట్ ప్రతిపాదనలు:

దేశస్తులనుండి పెట్టుబడులను అత్యధికంగా ప్రోత్సహించేలక్ష్యం

కేంద్రార్థిక మంత్రాంగపు కార్యదర్శులు శ్రీ దెహేజియా, శ్రీ భూతలింగం స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఫిబ్ర 28

వ్యక్తులు చెల్లించవలసి వచ్చే పన్నులలో అన్ని దశలందు, ముఖ్యంగా ఉన్నతాదాయ వర్గాలవారి పన్నులందు తగ్గింపునకు ముఖ్యోద్దేశం పెట్టుబడులుగా ధనం ప్రభుత్వానికి విడుదల కావడానికి సౌకర్యాలు కల్పించడమేనని కేంద్రార్థిక మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ వి. టి. దెహేజియా నేడు విలేఖరుల గోష్ఠిలో విపులీకరించారు.

డిసెంబరు 24 న లోకసభలో ఆర్థిక మంత్రి ప్రకటించిన క్రెడిట్ సర్టిఫికెట్లు కొత్త పారిశ్రామిక సంస్థలందు ఈ క్విటీల్లో పెట్టుబడులకు ఇచ్చే సౌకర్యంకూడా పెట్టుబడి సూర్కెటును మళ్ళీ ఉజ్జ్వలం చేస్తుందన్న అభిప్రాయంతోనే జరిగినట్లు కూడా ఆయన అన్నారు.

తన్నుతాదాయక వర్గాలకుఆదా

నిన్నటి 1965-66 సంవత్సరపు కేంద్ర బడ్జెటు ప్రతిపాదనలను అనగా హనపరుస్తూ శ్రీ దెహేజియా ఏడాదికి లక్ష రూపాయలు ఆదాయం కలవారు ఇప్పుడు 5 వేలు ఆదా చేసుకోవచ్చునన్నారు. ఆ దాయం పన్ను కొత్త షెడ్యూలునాయన వివరిస్తూ ఆయన ఈ మాట చెప్పారు. ఈ ఉన్నతాదాయ వర్గాలవారు సాధారణంగా వాటాలు కొంటుంటారన్నారు

అదనపు ఉత్పత్తికి ప్రోత్సాహం

ఉత్పత్తి అధికీకరణకు కూడా నిన్నటి బడ్జెట్ లో ప్రోత్సాహక సౌకర్యాలు ప్రకటించబడ్డాయని శ్రీ దెహేజియా పేర్కొన్నారు. ఉత్పత్తి సాగిస్తున్న పరిశ్రమలన్నింటికీ అదనపు ఉత్పత్తులకై నిన్న ప్రకటింపబడిన క్రెడిట్ సర్టిఫికెట్ల నిమిత్తం 1964-65 ప్రాతిపదిక సంవత్సరంగా పరిగణింపబడుతుంది. ఎక్కువగా దిగుమతి ముడి సరుకులమీద ఆధారపడి పరిశ్రమల్లో అధికోత్పత్తి ఇందు నిమిత్తం ప్రోత్సాహకం కాగలదని శ్రీ దెహేజియా అన్నారు. అభివృద్ధి రిబేటు పెంచి పు వల్ల కూడా కొన్ని పరిశ్రమలకు ప్రోత్సాహం లభిస్తుందన్నారు.

అభివృద్ధి రిబేటు

దేశంలో అభివృద్ధి రిబేటుకు 25 శాతం చొప్పున క్లెయిం చేయగల పరిశ్రమలు చాలా ఉన్నాయని శ్రీ దెహేజియా పేర్కొంటూ ఇనుము-ఉక్కు, ఫెర్రో-అలాయ్, ప్రత్యేక ఉక్కు, అల్యూమినం, రాగి, తగరం, పారిశ్రామిక యంత్రాలు మున్నగు పరిశ్రమల్ని ఉదాహరించారు.

విదేశీ పెట్టుబడులు

విదేశీ పెట్టుబడులనాకర్షించడానికి ఏమేమి కొత్త పథకాలు ఉద్దేశించబడ్డాయని విలేఖరులు ప్రశ్నించగా ఈ బడ్జెట్ లో విదేశీ ఆదాయాన్ని గురించిన దృష్టి ఎక్కువగా నిక్షేపం కాలేదని ఆర్థిక వ్యవహారాల విభాగం కార్యదర్శి శ్రీ ఎస్. భూతలింగం జవాబిచ్చారు. విదేశీ సంస్థల పెట్టుబడు వెలా ఉంటాయో ఊహించి నిర్ధారించుకోడంలో కొన్ని ఇబ్బందులున్నాయనీ అయినా విదేశీ సాంకేతిజ్ఞులకై రియాయతీలు ఇవ్వబడ్డాయనీ ఆయన అన్నారు.

సంపద పన్ను

భారీ యెత్తునగల పట్టణాస్తులపై అదనముగా విధించబడిన సంపద పన్నువలన నగరాల్లో గృహ నిర్మాణ కార్యక్రమాలేమి కుంటుపడలేదని శ్రీ భూతలింగం అభిప్రాయం వెల్లడించారు.

ఎగుమతుల రంగం

పరకమైన ఎగుమతులు పన్ను పరపతి సర్టిఫికెట్లకు అర్హమైనవో ప్రభుత్వం త్వరలోనే ప్రకటిస్తుందని కూడా ఆయన ప్రస్తావించారు విదేశీమారక ద్రవ్యం ఆర్జనకు సంబంధించిన ప్రోత్సాహక పథకాలు అక్కర్లేని ఎగుమతుల మేరకు ఈ పన్ను పరపతి సర్టిఫికెట్లు జారీకావడం సంభవిస్తుందని మాత్రం శ్రీ భూతలింగం సూచించారు. త్వరలోనే ప్రభుత్వం నిర్ణయాలు గైకొంటుందన్నారు.

గుప్తధనం

గుప్త ధనాన్ని స్వచ్ఛందంగా వెల్లడించడానికి తద్వారా చట్ట లబ్ధమైన శిక్షలనుండి తప్పుకోడానికి ఇవ్వబడిన మూడు నెలల గడువు పొడిగించడం ఉండదని కూడా శ్రీ భూతలింగం తెలియబరిచారు అటే గుప్త ధనం వెల్లడింపు గడువు మేనెలతో ముగుస్తుందన్నమాట.

66 మార్చి ఆఖరుకు ప్రజాఋణం 7842 కోట్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28

వర్తమానార్థిక సంవత్సరాంతానికి భారతప్రభుత్వపు ప్రజాఋణం మొత్తం 7188 కోట్లు ఉండగలదు. 1965-66 సంవత్సరాంతానికైతే ఈ మొత్తం 7842 కోట్లు పెరుగుతుంది. ఇందులో 5077.78 కోట్లు భారతదేశంలోను 2763.80 కోట్లు విదేశాల్లోను సేకరించిన ఋణం అన్నమాట.

అయితే తన రహస్యాదాయాన్ని ఏ వ్యక్తి అయినా ఇప్పుడు ప్రకటిస్తే ప్రభుత్వం అతనిపై చర్యలు తీసుకోదన్నమాటేనా అని ప్రశ్నించగా శ్రీ దేహేజియా జవాబిస్తూ అతడు ప్రకటించిన పద్ధతులను గురించి ప్రభుత్వం ఇంకేమీ అడుగబోదన్నారు-

పదిశాతం కస్టమ్స్ సుంకం

ఇటీవల విధించబడిన పదిశాతం కస్టమ్స్ సుంకం గురించి విలేఖరులు అనేక ప్రశ్నలు వేయగా శ్రీ భూతలింగం జవాబిస్తూ ఈ సుంకం వల్ల కొన్ని ప్రాజెక్టుల వ్యయం కొంత పెరుగుతుందని ప్రభుత్వానికి తెలుసునన్నారు. అసలు ఈ అదనపుసుంకం ఉద్దేశ్యం దిగుమతులను తగ్గించడమే నన్నారు. ఒక అలవాటు ప్రకారం తెప్పించే వస్తువులుకాక దిగుమతి అంశాలను మార్చే తత్వం కూడా ప్రోత్సహించాలని ఈ సుంకం విధించబడిందన్నారు.

పరిశ్రమలు ప్రధాన నగరాలనుండి ఇతర ప్రాంతాలకు తరలడానికి గల ఇబ్బందుల్ని ఈ బడ్జెటులో తొలగించినట్లు కూడా శ్రీ భూతలింగం పేర్కొన్నారు.

ఆదాయంపన్ను కొత్త షెడ్యూలు:

స్వల్పాదాయవర్గాలవారికి ఇతోధిక సౌకర్యాలు

ఇద్దరుపిల్లల గృహస్తు రు. 4500 ఆదాయం ఉంటే చెల్లించవలసి వచ్చేది రు. 10

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28

కొత్తగా ప్రకటించబడిన ఆదాయం పన్ను షెడ్యూలు ప్రకారం తన్నులు మినహాయింపు పరిమితిని పూర్తిగా తొలగించివేసి, దశలవారీగా అల్పాదాయ వర్గాలకు పన్నులో మినహాయింపులు అనుమతించబడ్డాయి.

కొత్త ఆదాయము పన్ను రేట్లు ఇవి-

రు. 5వేలవరకు 5శాతం, రు.5001 నుండి 10 వేలవరకు రు.250 తోపాటు 5 వేలకు పైబడిన మొత్తానికి 10శాతం, రు 1 001నుండి 15 వేల వరకూ అయితే రు. 750 తో పాటు 10 వేల పైబడిన మొత్తానికి 15 శాతము, రు. 15001 నుండి 20 వేల వరకు రు. 1500తోపాటు 15వేలు పైబడిన మొత్తానికి 20 శాతం, రు. 20001 నుండి 25 వేలవరకూ రు. 2500 తో పాటు 20వేల పైబడిన మొత్తానికి 30 శాతం, రు. 25001నుండి 30 వేల వరకూ రు. 4 వేలుతోపాటు 25వేలు పైబడిన మొత్తానికి 40 శాతము, రు. 30001 నుండి 50వేల వరకూ రు. 6వేలుతోపాటు 30 వేలు పైబడిన మొత్తానికి 50 శాతం, రు. 50001 నుండి 70 వేలవరకు రు. 16 వేలతో పాటు 50వేల పైచిలుకు మొత్తానికి 60 శాతం రు.70 001నుండి ఆ పైబడిన మొత్తం వరకు రు. 280 తోపాటు 70 వేల పైబడిన మొత్తానికి 65 శాతం.

ఈ రేట్ల ప్రకారం ప్రతివ్యక్తి ఆదాయమువన్ను చెల్లించాలి. అయితే బ్రహ్మచారి అయితే రు. 100, వివాహితుడై పిల్లలు కలుగని వ్యక్తికి రు. 175, వివాహితుడై ఒక్క సంతానము ఉంటే రు. 200, ఇద్దరుసంతానం ఉంటే రు. 215లు పన్ను లో మినహాయింపు ఉంటుంది.

వ్యక్తి అనార్జిత ఆదాయం 15వేలకు మించినా, అవిభక్త హిందూకుటుంబపు ఆస్తి లక్షకుమించినా సర్ ఛార్జి తగులుతుంది.

ఈ కొత్త షెడ్యూలువల్ల రు 2వేల వరకూ బ్రహ్మచారి, రు. 8500 వరకూ వివాహితుడై పిల్లలు లేని వ్యక్తి, రు. 8900 వరకు ఒక సంతానం గలవ్యక్తి రు. 4800 వరకు ఇద్దరు సంతానంగల వ్యక్తి పన్ను కట్టవలసినవారు.

ఇంతేకాక ప్రావిడెంట్ ఫండ్ రూపంలోను ఇన్సూరెన్స్ ప్రీమియంలరూపంలోను, క్యుమ్యులేటివ్ డిపాజిట్ రూపములోను కటేధనంలోసగంమొత్తానికి పన్నుచెల్లింపు అవసరం ఉండదు. ఈరకంగా పన్నుక్రిందికి రానిమొత్తం పరిమితి కూడా రు. 10 వేల నుండి రు. 12500 కు పెంచారు.

ఇద్దరు సంతానం ఉంటేవ్యక్తి ఆదాయం రు. 4500 దాటితే అతడు 64-65 లో 30 రూపాయలు, 65-66లో నైతే 10 రూపాయలు ఆదాయము పన్ను చెల్లించాల్సి ఉంటుంది అలాగే రు. 5వేల ఆదాయంఉంటే 60,85లు-7500 ఆదాయంవారు రు. 810, రూ. 285లు- 10వేల ఆదాయంఉండే

బస్సుప్రమాదంలో 15గురికి గాయాలు

కాకినాడ, ఫిబ్రవరి 28

కాకినాడ-రాజమండ్రి మధ్య ప్రయాణం చేస్తున్న ఒక ప్రయివేటు ప్యాసింజరు బస్సు నిన్న సామల్ కోట సమీపాన ప్రమాదానికి గురికాగా 15 మంది గాయపడ్డారు. వారిలో నల్గురు తీవ్రంగా గాయపడ్డారు.

వీరందరిని కాకినాడ ఆసుపత్రిలో చేర్చారు

ఒప్పందాల కిచులాటతో ప్రజలకు తిండికటకట:

టోకువ్యాపారులపై చిల్లర వ్యాపారులవిమర్శ, ప్రభుత్వంపై టోకువ్యాపారుల కోపం

హైదరాబాదు, ఫిబ్రవరి 28

హైదరాబాదు జిల్లా కలెక్టర్ కృషితో టోకుధాన్యం వ్యాపారులు, మిల్లర్లు, చిల్లర వ్యాపారస్తుల మధ్య కుదిరినఒప్పందాన్ని తు చ తప్పకుండా అమలుపరచవలసిందని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ నిన్న జరిగిన ధాన్యం కిరాణా చిల్లర వ్యాపారస్తులసంఘాల ఫెడరేషన్ ద్వితీయ సమావేశంలో తీర్మానించబడింది.

సమావేశంలో ప్రసంగించవలసి ఉన్న జిల్లా కలెక్టర్ శ్రీ బి. యన్. రామన్ రానేలేదు. శాస్త్ర అలస్యంగా వచ్చిన టోకువ్యాపారుల సంఘం అధ్యక్షుడు శ్రీ కొత్తూరి సీతయ్యగుప్త తీర్మానాలన్నిటిని అంగీకరించారు.

భాషపై విరాద

తీర్మానాలు ఇంగ్లీషులో చదువబడగా గందరగోళంచేశారు. కాగా ఆ తీర్మానాల్ని తర్జుమా చేసి చెప్పవలసి వచ్చింది. అంతకు ముందు చిల్లర వ్యాపారస్తుల ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ తీర్మాన్ సత్యనారాయణ తెలుగులో స్వాగతోపన్యాసం ప్రారంభించగా ఇంగ్లీషులో మాట్లాడాలని కోరారు. ఆయన సభవారిఅనుమతితో మాతృభాష తెలుగులోనే ప్రసంగించారు.

శ్రీ సత్యనారాయణ టోకువ్యాపారస్తుల విధానాలను తీవ్రంగా ఖండించారు. పెద్దచేప చిన్నచేపనుమింగేదే పద్ధతినే ఇవి సాగుతున్నాయని ఆయన అభివర్ణించారు. మునుపుకుదిరిన ఒప్పందము సరిగా అమలు పరచక పోకున్నందుననే ప్రజలకు మార్కెట్ లో ధాన్యం దొరకక ఇబ్బందులు పడాల్సి వస్తున్నదని ఆయన విడమరిచి చెప్పారు.

ప్రభుతం పైవిమర్శ

నిన్న సాయంత్రం ఆంధ్ర సారస్వత పరిషత్తు భవనంలో జరిగిన ఈ సమావేశానికి వాణిజ్యమండలి అధ్యక్షుడు శ్రీ ఎస్. రమాచార్ అధ్యక్షత వహించారు. ప్రభుత్వాహార విధానాలు చాలా తికమక పెడుతున్నాయన్నారు ధాన్య సేకరణలోను, పంపిణీలోను, ధరల నిర్ణయంలోను అన్నిటా ప్రభుత్వ విధానాలు స్పష్టంగాలేవని ఆయన విమర్శించారు.

శ్రీ కొత్తూరి సీతయ్యగుప్త ప్రసంగిస్తూ ఆహార మండలాలవల్లనే దేశం నాశనమౌతున్నదని వాటిని తొలగించాలని తీర్మానం చేయండని కోరారు. వస్తుకులలో నిజాయితీ లోపఉన్నదని తరచు విమర్శిస్తున్నందుకాయన అభిమానపడి అసలు మొత్తంసమాజంలోనే నిజాయితీలేపించినప్పుడు ఒక్క వర్తకులనే విమర్శించడమెందుకని సవాల్ చేశారు.

నిజాయితీ కోసం ఎల్లరంగాల్లోనూ పోరాడవలసిందేనన్నారు, లైసెన్సింగ్ ఉత్తర్వులు సరిగా లేవని ఆయనపేర్కొన్నారు. చివరికాయన టోకు-చిల్లర వ్యాపారస్తులనే భేదంచూపకుండా ఐక్యతతో ఉన్నప్పుడే ప్రభుత్వపు తప్పుడు పద్ధతుల్ని ఎదుర్కోగలమని అన్నారు.

తీర్మానాలు

నిన్నటి సమావేశంలో తీర్మానించిన మేరకు అమలు పరచవలసినఒప్పందము అంశాలు ఇవి: పంటనగరాల మిల్లర్లూ. ఈ మిల్లర్లు టోకు వ్యాపారస్తులు ఏర్పాటుచేసిన టోకువ్యాపారస్తుల కార్పొరేషన్ వారు కలిసి చిల్లర వ్యాపారస్తులకు ఫెడరేషన్ ఇచ్చిన లిస్టుపు కార్డులమీదనే చిల్లర దుకాణాలకువారివారి పాత వ్యాపారం మేరకు నిర్ణయమైనకోటా ప్రకారం ధాన్యం సప్లయి చేయాలి.

లాభం క్వింటల్ కు రు. 1 20నుండి రు 2 కు పెంచాలనీ, చిల్లర వ్యాపారస్తులకు పూర్వ వలెపంచదార,గోధుమ గోధుమ సరుకుల వ్యాపారానుమతి లభి పజేయాలనీ కూడా ప్రభుత్వాన్ని కోరుతూ నిన్న చిల్లర వ్యాపారస్తుల ఫెడరేషన్ తీర్మానించింది.

మొదటి క్రికెట్ టెస్ట్

న్యూజీల్యాండ్ 93-2

భారత జట్టు 397

మద్రాసు, ఫిబ్ర 28

ఇక్కడ నెహ్రూ స్టేడియములో న్యూజీలాండ్-ఇండియా క్రికెట్ జట్లకు మధ్య జరుగుతున్న మొదటి టెస్టు మ్యాచ్ లో ఈవేళ రెండవరోజు ఆట నిలుపుచేసే సమయానికి న్యూజీలాండ్ జట్టు మొదటిఇన్నింగ్స్ లో రెండు వికెట్ల నష్టానికి 93 పరుగులుచేసింది. అంతకుపూర్వం భారతజట్టు మొదటి ఇన్నింగ్సులో 397 పరుగులు సాధించింది,

నిన్న ఆట ముగిసేవేళకు 68 పరుగులు చేసి ఆడుతున్న సి. జి. బోర్డే, 14 పరుగులుచేసి ఔట్ కాకుండాఉన్న నడ్కర్ణి ఇండియా మొదటి ఇన్నింగ్సును కొనసాగించాడు, న్యూజీలాండ్ జట్టు నాయకుడు రీడ్ బౌలింగ్ లో బోర్డే ఈవేళ ఏడు పరుగులు చేయకుండానే నిన్నటి వ్యక్తిగతస్కోరు మీదనే ఔటయ్యాడు. తరువాత వరుసగాఇంజనీర్ 90 పరుగులకు, నడ్కర్ణి 75 పరుగులకు, వెంకటరాఘవన్ 4పరుగులకు ఔటయ్యారు.

న్యూజీలాండ్ తొలి ఇన్నింగ్సును జి.టి డౌలింగు, టి.డబ్ల్యు. జ్వాన్స్‌లు పారంభించారు. ఈ జట్టు స్కోరు 88 లకు చేరుకున్నప్పుడు వెంకటరాఘవన్ బౌలింగులో డౌలింగు నిష్క్రమించాడు. అప్పటికి ఆయన 29 పరుగులు చేశాడు. అంతట టి.డబ్ల్యు. సింక్లేర్ బారు రు.685, రు 595లు- రు.12500 ఆదాయానికిగాను రు. 1060, రు. 910 లు, 15 వేల ఆదాయానికి రు 1560, రు. 1285 లు ఆదాయం పన్నుచెల్లించాలి. 20 వేల ఆదాయం నుండి యాన్యుటీ డిపాజిట్ కూడా చెల్లించాల్సి వస్తుంది.

సెలవు ప్రకటన

హైదరాబాదు, మార్చి 1

మహాశివరాత్రి పండుగ సందర్భాన ఈ రోజుమాకార్యాలయానికి, ముద్రణాలయానికి సెలవు. గోలకొండ పత్రిక మార్చి 2వ తేదీ సంచిక వెలువడదు.

మేనేజర్

ఢిల్లీ కార్పరేషన్ సభ్యుల బృందం నగరానికి రాక

హైదరాబాదు, ఫిబ్రవరి 28

జాతనగరాల్లో డెయినేజి, నీటి సప్లయి పద్ధతులమపరిశీలించడానికై ఢిల్లీ మున్సిపల్ కమిషనర్ శ్రీ భగవాన్ సింగ్ నాయకత్వాన ఢిల్లీ కార్పొరేషన్ సభ్యులుగల ఒక ప్రతినిధివర్గం నిన్న హైదరాబాదు వచ్చింది. వీరు నిన్న డెయినేజి, వాటర్ సప్లయి శాఖ్రాన్ని సందర్శించారు. ఈ ప్రతినిధివర్గం నగరంలో ఉన్న ఈ పద్ధతులను చూసి మెచ్చుకున్నారని తెలుస్తున్నది.

వీరు ఏయే ప్రాంతములోని డెయినేజి, వాటర్ సప్లయి పద్ధతులను గమనించారో గానినగరంలో ప్రస్తుతంతా రెండు పద్ధతులు ప్రజాసౌకర్యాలకు బహుదూరంగా, చాలీచాలని సప్లయిలతో శిక్షపించబడుతున్నట్లు ప్రజలు భావిస్తున్నారు.

ఉద్యోగుల వేతనాల పరిశీలన:

ఏకసభ్య సభ్యుని నియమించడం కూడదని యన్. జి. ఓల ప్రకటన

హైదరాబాదు, ఫిబ్రవరి 28

ప్రభుత్వోద్యోగుల వేతనాలస్కేళ్లను పరిశీలించే బాధ్యతను ఏకసభ్య వేతన నిర్ణాయక సంఘానికి అప్పగించ పూనుకొనడం కేవలం సాహసమేకాక అనేక చిక్కులతో ముడివడినటువంటి చర్యయని రాష్ట్ర నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శ్రీ ఎ త్రిరాములు నేడిక్కడ వక్కాణించారు.

"మా అభిప్రాయాలకు భిన్నముగా ఏకసభ్య వేతన నిర్ణాయక సంఘాన్ని నియమింప వలయునని ప్రభుత్వం పట్టుదల పడితే మేము దానిని ప్రతిఘటించి తీరుతాం"అని శ్రీ త్రిరాములు వక్కాణించారు.

88 శాఖలకు చెందిన 534 విధాల ఉద్యోగుల వేతనాల స్కేళ్లను పరిశీలించవలసియున్న ఈ సంఘ నియామక ఉద్దేశ్యాన్ని గురించి వివరిస్తూ వేతనాల నిర్ణయ సంఘం విస్తృత ప్రాతిపదికపై కనీసం ఐదుగురు సభ్యులతోనైనను కూడుకొని ఉండడమేగాక ఉద్యోగుల సంఘ ప్రతినిధులకు కూడా స్థానం కల్పించబడి ఉండాలని శ్రీ శ్రీరాములు పత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తూ స్పష్టీకరించారు.

ఇన్ని విషయాలలో ఏదైనా ఒక్కటి విచారించేందుకు ఏకసభ్య సంఘ సరిపడవచ్చు తప్ప అన్ని విచారించజాలదని ఆయన అన్నాడు. ....

అరబ్ లీగ్ ఉన్నత కార్యదర్శి హైదరాబాదు రాక

శ్రీ ఎ. సి. స్వాగతం

హైదరాబాదు, ఫిబ్రవరి 28

అరబ్ లీగ్ ఉన్నతకార్యదర్శి అబ్దెల్ ఖలీల్ హసౌనా ఈఉదయం ఢిల్లీనుండి రెండురోజుల పర్యటన పై హైదరాబాదు వచ్చాడు.విమానాశ్రయములో ఈ ఉదయం రాష్ట్ర పి.డబ్ల్యుడి.మంత్రి శ్రీ ఎ. సి.సుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీ కె. ఎన్, అనంతరామన్, ఇండో-యు.ఎ.ఆర్ సౌహార్ద సంఘం ప్రతినిధులు స్వాగతమిచ్చారు. భారతదేశంలో అరబ్ లీగ్ ప్రతినిధి క్లోవిస్ మక్సూద్ కూడాహసౌనా వెటవచ్చాడు

స్వర్గీయనెహ్రూ ఆహ్వానాన్ని పురస్కరించుకొని తానిప్పటి భారత పర్యటనకు వచ్చినట్లు హసౌనా విలేఖరులతో మాట్లాడుతూ అన్నాడు. బాండుంగ్ సమావేశానికివెళ్తూ ఆయన 1955 లో ఒకసారి భారత దేశానికి వచ్చిడన్నాడట.

భారతదేశం అరబ్ దేశాలకు సౌహార్దదేశమనీ ఈ స్నేహసంబంధాలు చెడగొట్ట ప్రయత్నించేవారి కెవ్వరికీ తావివ్వకుండా జాగ్రత్తతీసుకోగలమనీ అబ్దుల్ ఖలీల్ హసౌనా పేర్కొన్నాడు.

ఇండియా పాకిస్తాన్ లు తమ వివాదాల్ని సమరసభావంతోసపరిష్కరించుకోవాలని అరబ్ లీగ్ ఉన్నత కార్యదర్శి ఆశించాడు.

హసౌనా వెంటన్నే గవర్నర్ శ్రీపట్టం తానుపిల్లాను, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని కలిశారు.తరువాత చరిత్రాత్మకమైన చార్మినార్‌ను, మక్కా మసీదును, ఇతర కేంద్రాలను సందర్శించారు. ఈరాత్రి హసౌనా గౌరవార్థం ముఖ్యమంత్రి విందు నేర్పాటుచేశారు. రేపుకూడా నగరంలోఉండి ఆయన మంగళవారంనాడు బెంగుళూరు వెళ్తాడు.

నెహ్రూ ఫుట్బాల్ టోర్నమెంటు

హైదరాబాద్, ఫిబ్ర 28

ఇక్కడ ఫతేమైదాన్ స్టేడియంలో ఈవేళ సాయంత్రం జరిగిన నెహ్రూ ఫుట్ బాల్ టోర్నమెంటు తొలి మ్యాచ్ లో మద్రాసుకుచెందినఈస్టుఆసియాటిక్ జట్టు దక్కన్ డైనమస్ జట్టును ఒకే ఒక గోలుతో ఓడించింది. ఆట ముగియడానికి 10 నిమిషాలు పూర్వం రైట్ ఇన్ వదూర్ ఈ గోల్ సాధించాడు. ఈస్టుఏసియాటిక్ జట్టు రేపు ఇఎంఇ. తో పోటీ చేస్తుంది.

విద్యాసాయి హెచ్చింపుకు ఆధ్యాపకులుకృషిచేయాలి

వరంగల్లులో రెవెన్యూ మంత్రి శ్రీనూకల రామచంద్రారెడ్డి ఉద్బోధ

వరంగల్ ఫిబ్రవరి 28

విద్యాస్థాయిని పెంపొందించేకృషికి అధ్యాపకులు తమసుతాము అంకితం చేసుకొనవలేనని రివెన్యూ శాఖామంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి ఉద్బోధించారు.

రాష్ట్ర ఉపాధ్యాయసంఘం వరంగల్ జిల్లాశాఖ ఆధ్వర్యాన ఏర్పాటు చేయబడిన విద్యగోష్ఠిని ప్రారంభిస్తూ

రంగంలోకి ప్రవేశించాడు. వీరు ఉభయులు కలిసి మరో 20 పరుగులుచేసిన పిమ్మట జార్విస్‌ను సులీమ్ దురాని 9 పరుగులకే క్లీన్ బౌల్ చేశాడు. విచిత్రమేమిటంటే జార్విస్ ఈ 9 పరుగులు చేయడానికి 128 నిముషాలు తీసుకున్నాడు. రెండవ వికెట్ పతనానంతరము నాయకుడు రీడ్ వచ్చాడు. ఈ రోజు ఆటముగిసే సమయానికి సి క్లీన్ 25 పరుగులు, జాన్ రీడ్ 16 పరుగులు చేసి ఆడుతున్నారు.

టెన్నిస్:

ఆంధ్ర బాలురకు అంతర్ రాష్ట్ర "ఛాంపియన్ షిప్"

పూనా, ఫిబ్ర 28

ఇక్కడ నిన్నసమాప్తమైన అంతర రాష్ట్ర టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలలో ఆంధ్ర బాలురు ఉద్దండులయిన మద్రాసు ఆటగాళ్ళను ఓడించి ప్రథమ స్థానము పొందడం రాష్ట్రానికి గర్వకారణం. ఆంధ్ర జూనియర్ ఆటగాడు శంభూనాథ్ మిశ్రా సింగిల్స్ మ్యాచ్ లో మద్రాసు ఆటగాడు ఏ. అమృతరాజ్‌ను 6-1, 9-7 స్కోరుతో ఓడించాడు.

డబుల్స్ మ్యాచ్ లో శంభూనాథ్ మిశ్రా, శ్రీనివాసరావులు కలిసి సి.జి. కె. భూపతి, చంద్రశేఖర్‌లను ఓడించారు. స్కోరు; 4-6, 7-5, 6-1.

పురుషుల ఛాంపియన్ షిప్‌ను అంతా ఆశించినట్లుగానే బెంగాల్ ఆటగాళ్లు సాధించారు.

మహారాష్ట్ర మహిళల ఛాంపియన్ షిప్ విరుదా పొందింది. సింగిల్స్ మ్యాచ్ లో నిరుపమా వసంత్ (మహారాష్ట్ర) లక్ష్మీమహాదేవన్ (మద్రాస్)ను ఓడించారు.

డబుల్స్ మ్యాచ్ లో నిరుపమా వసంత్, లీలాపంజాబీలు లక్ష్మీ మహాదేవన్, లొల్లిలి కుమార రాణిలపై గెలుపొందారు.

ఉత్తమ భావిభారత పౌరులుగా రూపొందేందుకు గాను విద్యార్థులు క్రమశిక్షణను అలవరచుకొని విజ్ఞాన ఆర్జనే ధ్యేయముగా పెట్టుకోవాలని మంత్రి అన్నారు. ఈ ధ్యేయసాధనకే ఉపాధ్యాయులు, విద్యార్థులు కృషి చేయాలని మంత్రి అభిభాషించారు.

జాతీయ సమగ్రతను కాపాడవలసిన ఆవశ్యకతను వక్కాణిస్తూ. దేశ సమైక్యతకొరకు ప్రాంతీయ, కుల, మత, సంకుచిత ఆలోచనలను ప్రజలు విస్మరించాలని శ్రీ రామచంద్రారెడ్డి అన్నారు. దౌర్జన్య పద్ధతులను ఆయన ఖండించారు.

ఉపాధ్యాయ సంఘం కేవలం వృత్తి సంస్థగా పనిచేస్తూండాలన్నీ అధ్యాపకులు తమకుతామే ఒక క్రమశిక్షణా నియమావళిని రూపొందించుకొనవలెనని కూడా మంత్రి అన్నాడు.

శాసనమండలి సభ్యుడు శ్రీ వి.పి. రామారావారి, రాష్ట్రోపాధ్యాయసంఘాధ్యక్షుడు శ్రీ ముత్తారెడ్డి. జిల్లా ఉపాధ్యాయ సంఘ అధ్యక్షుడు శ్రీ రామసుబ్బారావుకూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

స్వంతానికి పొదుపు చేయండి
జాతి కొరకు పొదుపు చేయండి
సంతతి కొరకు పొదుపు చేయండి
ఆపత్కాల అవసరానికి పొదుపు చేయండి

జాతీయ పొదుపు పక్షం

1965 మార్చి 1 వ తేదీ నుంచి
15 వ తేదీ వరకు

యీ పక్షం రోజులలో రాష్ట్రంలోని ప్రతి పౌరుడు పొదుపుచేసిన ప్రతి పైసా దిగువ పద్ధతిలో మదుపు చేయవచ్చు :-

1. పోస్టాఫీసు సేవింగ్స్ బ్యాంకు
2. క్యుములేటివ్ టైం డిపాజిట్లు
3. జాతీయ రక్షణ సర్టిఫికెటు
4. రక్షణ డిపాజిటు సర్టిఫికెట్లు
5. అన్యూటీ సర్టిఫికెట్లు

లభించిన ప్రతి కణాన్ని జాతీయ పొదుపు ఉద్యమ ప్రచారానికి వినియోగించండి, ఏజంటుగాచేరి పార్టుటైమ్ ఆదాయం సంపాదించండి.

మరణించిన మనిషికి
రాష్ట్ర ఆర్థికశాఖ ఆదేశం!

హైదరాబాదు, ఫిబ్రవరి 28

నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘాన్ని ఇప్పుడు ఒక "పెద్ద సమస్య" పీడిస్తున్నది. చనిపోయిన వ్యక్తికి, ప్రభుత్వ ఆదేశాల మేరకు, ఈ సంఘం యిప్పుడొక సలహా యివ్వవలసి వచ్చిందట. స్వభావ సిద్ధంగా వినమ్రత జీర్ణించుకొని పోయిన ఉద్యోగులు, ఒక గెజిటెడ్ అధికారి సంతకంతో విడుదలైన ఉత్తర్వును ఎలా శాదనగలగుతారు!

అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి కాంపౌండరు మూడేండ్ల క్రితం చనిపోయాడు. 27 సంవత్సరాలు ప్రభుత్వ ఉద్యోగ లో ఉన్న ఈ కాంపౌండర్ భార్య ప్రభుత్వానికొక విజ్ఞాపన పత్రం సమర్పించుకొంటూ, తమకు రావలసిన పెన్షన్ వగైరా సొమ్ము ఇప్పించుమని కోరింది.

ప్రభుత్వానికి తన మొర ఆలకించే తీరికలేదని గ్రహించి ఈమె సహాయానికి యన్. జి. ఓల సంఘాన్ని కోరింది. ఈ సంఘం ప్రయత్న ఫలితంగా మూడేండ్ల తదుపరి ఇప్పుడు ప్రభుత్వ ఆర్థిక శాఖనుండి ఒక అసిస్టెంటు సెక్రటరీగారి సంతకంతో శ్రీముఖం వచ్చింది.

దరఖాస్తును తన పైఅధికారుల ద్వారా పంపుకొనుమని కాంపౌండర్‌కు సలహా ఇవ్వవలసినదిగా ప్రభుత్వం తమ సమాధానంలో యన్ జి. ఓల సంఘాన్ని ఈ లేఖలో కోరింది. అయితే, మూడు సంవత్సరాలక్రితం పరమపదించిన వ్యక్తికి ఈ విషయం ఎలా తెలపాలన్నదే ఇప్పుడు యన్. జి. ఓల సంఘం

శివరాత్రి సంస్మరణ:

అవధాన చక్రవర్తి: చెళ్ళపిళ్ళ

"దోసమటంచెఱిగియును, దుందుడు కొప్పగ. బెచినార మోరము, రెంపు బారంకు. మేమె కవీంద్రులమంచుఁ దెల్పగా రోపమఁ గల్గినన్—కవిరుల్—మమ గెల్వఁడు; గెల్తురేని, యీ॥ మోరము దీసి, మీ పద సమీప ములన్ దలలుంచి మొక్కమే॥

అని. నిబ్బరముగ జెప్పికొనిన వీరంవాఁడెడీ! "ఒప్పెద మొక్కమాట! కడు చేవదలిర్పగ ట! నృపాగ్రణీ! గుప్పితిమేసి, పద్యముల గుంపుల నర్జున॥ దాపావమ్ములో గుప్పలుగాగ బాణములు గుపిన రీతిగ, నెవ్వడేఁదా చెప్పగలాడె? "వాక్పతి" నని చెప్పిన చెయమె? శృంగ భంగమున్—॥

అని. ఆంధ్ర కవితాసామ్రాజ్యములో స్వైర విహారాన్ని కొనసాగించిన, అవధాన సామ్రాజ్య పట్టభద్రుఁడెడీ?

అవఁగో! శివరాత్రి నాడు శివ సాయుజ్యమైనది. రత్నకాంతులతో సిరాజనములందు కొనుచున్నాఁ! "విరోధి" నామ సంవత్సరము మన పాలిటి విరోధియైనఁ—ఆనాటితోనే,

తే॥ "కరగి పోయెను తెలుగు ఒంగారు కొండ
పారిపోయెను తెలుగు సంపద లతలు
చెరఁగిపోయె తెలుగు స్తుతి తీలమి
ఆరిపోయె తెలుగు కావ్యముల జ్యోతి॥

1910 ఆ బి, వ పాండలో, శీర్ణవార్ధక్యమగా ఉన్న, ఆంధ్ర కవితా సామ్రాజ్యాన్ని ఉద్ధరించి, దేశానికి వాల్మీకి దిక్కులా నిజమగు పతాకలను నిలిపిన, ఆంధ్ర కవితకి, శిక్షకుడుగాని మంచిన, నిజమగు పండితుఁడు—కవి సార్వభౌముల—శతావధానుల— శ్రీ తిరుపతి వెంకటకవుల— అందు, వెలిగిన కవీంద్రుఁడు, ప్రథమ స్మరణీయుడు.

సీ॥ శతఘంట కవనమ్ము సల్పు సంగతి యన్నఁ
గరతలామలకమ్ము గాదె! మాకు,
అష్టావధాన కష్టావలంబన్న
"నంబికి కండయ దండనంబు" మాకు,
ఒకధారా విశ్వాడంబరంబన్న
నల్లే పైబడినడక మాకు,
సత్కావ్య నిర్మాణ చాకచక్యంబన్న
పడ్రి సోపేత భోజనము మాకు,,

అనిపల్కె. 'మూడు శతాబ్దుల నుండి మూగైపోయిన, తెలుగు సరస్వతిని పట్టితోనే, వసంత మాసపున్ కోయిలజేసి, యెల్లెడల గుమ్మగజేసినాడు ఈ దింతి విశాంతయశో విహారుఁడు.

ఆదిమ ఆంధ్రసాహిత్య విధాతన్నయ. మనము, ఆనాసతో గ్రోలుచుండిన, తన గానామృత పూర్తియగుటకు ముందే పరమపదమునుఁ జేరినాడు. ఆ శేషించిన కవితామృతమును, వెదజల్లుటకే ఇచో! దైవము, ఆ "నన్నయ"ను మరల ఈ వెంకట శాస్త్రి రూపమునఁ జేరంపి, కడియుపోయి, నీవు కవిగా రమ్మని శాసించినాడు. లేకున్న— సుందర అరవింద సరదధుని బుధవిధుచుచు కెయితతో—పాడవోద్యోగ విజయమ—దేహీ భాగవతము గౌరవము — శ్రీ కాణాదమ— అర్థనారదమ—ప్రభాతి ప్రద్యుమ్నమ—ఇల్లెటూళ్ల పట్టుదలలు—దంభవామనమ—శ్రీ మదాంధ్ర స్కాందమ—ఎన్నెన్ని కావ్యములు గలవు— ఒట్టి ప్రబంధములను వృథాచేసి. "అనువ రామలింగ బిరుదాంకుడ, అసి ఇక్కటి కీరవము. దిగ్గజములు వడంకుచున్నట్లు గర్జించఁగలదా! ఒక మహాశయుడు చెప్పినట్లు,

"విద్యానగర రాజవీధులనుండి
కదలి వచ్చినది నీకడకు కైత"
తనదు కవితారీతులను, విశదీ
కరించి "రససిద్ధా
కవీశ్వరా!" అను నానఁడిని దల
పించుచున్నాడు! చూడుడు!
సీ॥ "ముద్దుముద్దుగఁ జెప్పబూని
తిమా!
వన్నెలాడి తీయని మోవిలంచ
మిచ్చు;
కఠినమ్ముగాఁ జెప్పగడగితిమా!
ఫాల్గుణ
కాంత పయోజముల్—కాన్కలొసగు
సరస రీతినిఁజెప్పి దొర కొంటిమా!
వాలు
గంట్రిలేజూపు సుంకమ్మొసంగు,
మిశ్రరీతినిఁ జెప్పమేకొంటిమా!
బోటి
బిరువు కౌగిలి పన్నఁబెట్టి తీరు,
ఆరుధార కవిత్వమ్మునందుకొంటి
మేని. అభిసారికయుదండ
మిచ్చితీలు"

ఇంతకన్నను ఏమికావలయును? మూలమూల ఉన్న కవితావిలాసినిని, రంగస్థలమున నాట్యమాడించుచున్నాడు గదా!

ఆశ్మకూరు సంస్థానంలో, అలతి అలతి మాటలతో బహులౌకికంగా వీడ్కోలు గొంటున్నాడు.

శ్రీ అఖండం గోపాల కృష్ణమూర్తి

ఉ॥ వేనవి తగ్గదాయె. మిము
విడుటకున్ మనసొగ్గదాయె, మా
వాసము దూరమాయె. పర
వాసమొనర్చుట భారమాయె, మా
కోసము తల్లిచంద్రు లిదిగో!
అదిగో! యని చూచులాయెఁ; వి
శ్వాసములర్పవే! నెలవొసంగిన
పోయెదమయ్య! భూవరా!

మరియొక నృపేంద్రుణ్ణి వర్ణిస్తున్నాడు.

కం॥ "కనుఁగొంటిమి: కనకుంటిమి,
కనుగొనుచున్నాము గాని.
కలరాజుల మా
కనుగొన్న దేశములలో
మన చిన్నాయిన్న నృపతి
మణి పూసనుడి!"

ఈకవితా ప్రతిభ కేమిగాని, దివాకర్ల తిరుపతి శాస్త్రిగారితో వెంకటపతి వేంట కవులై" "గోపి పెట్టి ముద్దు కోమల కవిత నేర్చి" నానారాజ సందర్శనము గావించిన సందర్భమున వీనుల విందుగొల్పు కొన్ని ఘటములు వినుఁడు:—

ఈతిరుపతి కవీశులు మరియొక తిరుపతి వేంకటేశులను దర్శించి, స్తుతిస్తున్నారు!

సీ॥ కానుగొప్పన నింతగా నార్జ
నముచేసి
తెంకఁదెచ్చెను నాకింతలేదు,
గడగడలాడి నిన్ కానంగ నే
తెత్తి,
గానఁబోయిన మమ్ము గాంచు
టరిది
ప్రీతితో నీకన్నితు
రెత్తైన, మా
కింత ఇచ్చియు, ఎంతు రెంతో!
యనుచు;
సేవించినీకు వాంఛితములిత్తురు,
సేవ
గాలించినను మాకు కానుసీరు.
తే॥ వేయిమాటల ఫలమేమి? పేరు
లొక్క
లైనను, నదృష్టములు వేరలై
చెలఁగు
సరస తిరుపతి వేంకటేశ్వర
కవీంద్రి
కరణ! తిరుపతి వేంకటేశ్వ!
నమోస్తు!

ఈఅవధాన చక్రవర్తులు, ఒక బ్రహ్మాగ్రేసర చక్రవర్తి కడకేగి భక్తి చేయగా "నన్నము" లక వచ్చినారని కాబోలు! ఈద్వయ్యకవులకు పరూపవ్యము తెచ్చినాడ! ఆకోపమును శాతజాలక వేంకటశాస్త్రి దారిలో ఓరు తితో పద్యములతో పనంగించుచున్నాడు! చూడుడు!

మ॥ ఒక యేనాకికి, చిన్ని కుర్రకికి, అయుష్కర్మ, వారి గ్రంథము లెంతచక్కగనుండునో అని ఆక్షేపణము.

అందులకా తిరుపతి వేంకటకవులు "ఆయ్యా పెద్దలు శామూహించిన "కొంగముక్కు" అను అర్థము" తోనే ఈ బిరుదును ధరించియున్నారము—ఎదుకనగా ఎప్పటికైనను శాతవాహనులు లభింతురనియు, అప్పుడు చక్కగ సమాధానము చెప్పవచ్చుననియు,

"శాతి" యనగా, క+అతి-నీరు త్రాగి జీవి చునది (సేప) అని అర్థము.

మరియొక ఘట్టము

ఒక సభలో శతావధానం జరుగుతోంది. 50 మంది ఒక వరుసలో, తక్కిన 50 మంది వెనుక వరుసలో కూర్చున్నారు. అందులో ఒక పృచ్ఛకుడు విషయమెక్కువ దొరకదుగదా అని "చీకుముల్లు"మీద సీసపద్యంలో చెప్పుమన్నాడు-శాస్త్రిగారు అందరికీ వర్ణించక్కర పాఠం చెప్పుకొస్తున్నారు!

రెండు పాదములయిన తరువాత ఈ "చీకుముల్లు"వాడు, మొదటి వరుసలోంచి, జరిగి, సూటిగా, వెనకాల వరుసలో, కూర్చున్నాడు-సూక్ష్మబుద్ధితో ఈ విషయం గ్రహించారు శాస్త్రిగారు-ఇక చూడండి ఆ "చీకుముల్లు" వాడి పద్యం.

సీ॥ నిన్ను గాల్చిన! గాని నీ బుద్ధి మానవే
ఛీ! యేమనందునే! చీకుముల్ల!
దొంగ రీతిని దూరి దొంకకు దువుగదే!
ఛీ! యేమనందునే! చీకుముల్ల!
పొరలోపలంజేరి పోటుఁగూర్చెదుగదే
ఛీ! యేమనందునే! చీకుముల్ల!
ఘదమాళయించియు బాధపెట్టెదుగదే
ఛీ! యేమనందునే! చీకుముల్ల!
నిన్న మర్యాదగాఁ జూచునేని యెట్టి
దట్టదేసియు నీదు కోతలకులోను
చెప్పుదెబ్బకు తప్ప నీ చెడ్డగుణము
నీ కదుసుమా! ఇసీ! ఇసీ!
చీకుముల్ల!

ఇంకా ఆ పృచ్ఛకుడి గతి మీరే గ్రహించుకోవాలి!

సమస్యా పూరణము

కాస్త శృంగారంగా ఉన్న, భిన్న రుచులకు అలవాటు పడిన, పృచ్ఛకుల సమస్యలను- పృచ్ఛకులిచ్చిన సమస్యలను, ఎంత చమత్కృతితో పూరిస్తున్నాడో చూడండి! అవధాని!

"మానవతీలలామ కనిమానమె చాలును, చీరయేటికి" అని సమస్య?

ఉ॥ ఓట! నవీనతచోర! పృథయుంచి
పటమ్ములనిచ్చి, వేగ, "మా
మానము గావుమ" న్న ప్రజమానిని
పల్కులకౌతొ వింతన
వ్యాసనసీమఁ దోపఁ,గమలాక్షుడు,
దాఁటు పల్కెమానినీ!
మానవతీలలామ కనిమానమె
చాలును! చీరయేటికిన్?

శా॥ సంధ్యావందన మాచరింపవలదా!
చౌశీతి బంధమ్మునన్
('ద్య' కార ప్రాసం—
అంటే 'పేళ్ళ' గ్రహించాలి)

శా॥ వింధ్యాద్రి ప్రతిరోధబల్—కుచ
మునన్—చేపట్టి చెంపొద్దు. కా
మాంధ్యంబార్పగలేక, వెర్రివలె.
నేలా మచి ఈ రాతిరిన్
వంధ్యంజేసెదు! కాముకేళియనగా
పాండిత్యమా! లేక నీ
సంధ్యావందనమా!- చరింపవలదా
చౌశీతి బంధమ్మునన్॥

'ఈ కలసారస్యము నీకకాని తెలియంగరాదు! బింబాధరీ!

ము॥ 'కలగంటిని, వివరింపుమీ, కల
చమత్కార బుని' వంచు, న
వ్వొలయన్—బల్కిన వారకాంతగని, "యోహో! ఈ కలా!
ననా! ... కిది చెప్పితక్కయమగునా!
ఇది చిహ్నాడగ నీ కల సారస్యము
నీకకాని తెలియంగరాదు
బింబాధరీ!

"అంధుండర్థ నిశీథమందు, గనె
న య్యర్కేందు బింబమ్ములన్."

శా॥ "పుంధర్మేత నరాంతకీ కవులతో"
భూపాలకు డాడిత
యాంధ్రస్త్రీకృత గళ్ళ స్తిబిలముల
దివ్యవృత్తి వర్ణించి, స
ద్గ్రాంథమ్ములన్—రచియింపుడీ!" యనిన
దద్గ్రాంథాన సంధాన, నిద్రాధుండర్థ
నిశీథమందుగనె! నయ్యర్కేందు
బింబమ్ములన్॥

"గణచతుర్థినాడు ఫణిచతుర్థి"
ఆ॥ వె॥ 'ఎన్నినమలాయె నిట
నిన్నడిచి, నీ
పరిధి!' యనిన, ఎబత్తికాయె భర్త
'నేఁడెన్నగ పనులెలాయెనా నేడు
గణచతుర్థి - నాడు ఫణిచతుర్థి
"అభిపతి హి వేశ్యాలి గనము
నిద్దయోగి"

శ్లో॥ విపిన మధిరసంతం
మౌనిరాడృశ్య శృంగం
స్వనగర ముని నేతు
తద్గతా వారయోషా
పరమతి యతి బుధ్యా

(8 వపేజీ చూడు)

దివ్యజీవన సమాజం నూతన కార్యాలయం

విభూతి జ్యోతిస్వామి ప్రారంభోత్సవం

హైదరాబాదు, ఫిబ్రవరి 28

దివ్యజీవన సమాజం కార్యకలాపాల కొరకు ఉద్దిష్టమైన నూతన కార్యాలయానికి టాంక్ బండికి కుడివైపున నున్న దిగువ ప్రాంతాలలోని పురేంద్ర బాగ్‌లో 26 ఫిబ్రవరినాడు విభూతి జ్యోతిస్వామి శ్రీ నిత్యానంద్ కవీశ్వర్ ప్రారంభోత్సవం చేశారు. గణేశ దేవి, శివస్తోత్రాలతో స్వామిజీ కార్యక్రమాన్ని ప్రారంభించారు, దివ్యజీవన సమాజం స్థాపక అధ్యక్షుడగు శ్రీ స్వామి శివానందకు శ్రద్ధాంజలి అర్పించారు. విభూతి జ్యోతి స్వామి శివానందస్వాములవారికి శిష్యులు, గురుబంధువులు.

"శ్రీ శివానంద స్వాములవారు విశిష్ట ఋషి; పిల్లలలో పిల్లవాడు, యువకులలో యువకుడు వృద్ధుల్లో వృద్ధులు కూడా. చివరికి స్త్రీలలో స్త్రీలే మెలగగలరు. ఈ విధంగా వారు జీవితాన్ని దివ్యజీవన సమాధ్యవస్థలో సఫలం చేసుకొన్నారు, వారి ఉత్సాహం-మనస్తత్వం ఏ పరిస్థితిలోనైనా, ఏ వాతావరణంలోనైనా సులభంగా పొదిగిపోయేది అని శ్రీ నిత్యానంద కవీశ్వర్ వివరించారు.

శ్రీ నిత్యానందస్వాములవారిని శివానందులు ప్రభావితం కావించినంతగా మరెవ్వరూ కావించలేదనికూడా ప్రస్తావించారు,

స్వాములవారు తమ ఉపన్యాసంలో దైవస్తుతి ద్వారా ఆనందమగ్నులు కావలసిందని ప్రబోధించారు.

హృదయంలో సదా భగవంతుణ్ణి స్మరిస్తూ మాట్లాడుతూ, పరిశక్తితో ఐక్యం చెందడమే వాస్తవ మౌనమనీ ఒక రకంగా బాహ్య వస్తువులతో వ్యక్తులతో అనాసక్తిగా వుండడమే ఉత్తమ మౌనమనీ చెప్పారు.

వంగిన శిఖరాన్ని తిన్నగా తీర్చిన వైనం

సమర్కండ్, ఫిబ్రవరి 28

ఉజ్బెకిస్థాన్‌లోని అతి ప్రాచీన నగరమైన సమర్కండ్‌లోని ఉలుగ్‌బెక్ మసీదు శిఖరం 80 సంవత్సరాలుగా నిటారు స్థితినుండి 156 సెంటిమీటర్లు ప్రక్కకు వంగి వుంటున్నా, ఇంతకూ దీనికి తీగలుకట్టి పడిపోకుండా కాపాడుతూ వచ్చారు

ఇప్పుడది నిటారు స్థితికి తీసుకొని రాబడింది. శిఖరాన్ని తిన్నగా చేయడానికి రెండు మాసాలు సన్నాహాలు జరిగాయి. శిఖరం పూర్తిగా తొలగింపబడి 2,000 టన్నుల కెపాటీగల హైడ్రాలిక్ జాక్‌లు అమర్చబడిన ఉక్కు చట్టంమీద నిలబడింది. అటుతర్వాత హైడ్రాలిక్ జాక్‌ల సహాయంతో తిన్నగా చేయబడింది.

ఈ శిఖరాన్ని తిన్నగా తీర్చడానికి ఉపయోగించిన పద్ధతిని ప్రక్కలకు వంగిపోయిన యేర్పాటుయే నిర్మాణానైనా, ఇటలీలోని పైసా శిఖరాన్ని కూడా తిన్నగా తీర్చడానికి ఉపయోగించవచ్చునని అంటున్నారు. ప్రఖ్యాత ఖగోళ శాస్త్రజ్ఞుడు ఉలుగ్‌బెక్ నడిపిన పాఠశాలయొక్క శిఖరం యిది. పదిహేనవ శతాబ్ద ప్రథమార్థం భాగంలో నిర్మింపబడిన యీ శిఖరంయొక్క బరువు 970 టన్నులు.

సినిమా స్టూడియోల నిర్మాణానికి ఆర్థిక సహాయం

గడువు పొడిగింపు

హైదరాబాద్, ఫిబ్ర 28

హైదరాబాద్‌లో సినిమా స్టూడియోలను నెలకొల్పడానికిగాను ఆర్థిక సహాయం పొందడానికై దరఖాస్తు చేయడానికై గడువు పులేదీని 15-3-65 కు పొడిగించడం జరిగింది.

హైదరాబాదు శివార్లలో ప్రత్యేకముగా సినిమా స్టూడియోలనిర్మాణానికై ఎన్నికచేసిన స్థలములో రెండు స్టూడియోలను నిర్మించడానికై 10 లక్షల రూపాయలను ఋణ రూపంలో యివ్వడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించింది. ఈ అవకాశాన్ని వినియోగించుకోదలచిన పారిశ్రామిక వేత్తల సమాచార పౌరసంబంధాల శాఖ డైరెక్టరు, హైదరాబాదు గారికి 15-3-65 లేదీలో గా దరఖాస్తులు పంపుకోవాలి. ఈదరఖాస్తు పత్రాలను పైనచెప్పిన డైరెక్టరు గారి వద్దనుండి ఆఫీసు పనిచేసే వేళలలో పొందవచ్చు.

ఆకాశవాణి విజయవాడకేంద్రం కార్యక్రమ సలహా సంఘం

హైదరాబాద్, ఫిబ్ర 28

మంత్రి పట్టణంలో శ్రీవేణీప్రసాదరణ సంస్థ మేనేజరు పోస్టుమాస్టరు శ్రీ భావరాజు నరసింహారావు ఆకాశవాణి విజయవాడ కేంద్రం తాలూకు కార్యక్రమ సలహాసంఘంలో రెండు సంవత్సరాలపాటు సభ్యులుగా నియుక్తులయినారు.

ఇండొనీషియాలో:

అమెరికన్ రబ్బరు తోటలు స్వాధీనం

యు.ఎస్.ఐ ఎస్‌ల మూసివేత, హాలీవుడ్ చిత్రాల ప్రదర్శనపై నిషేధంకూడా

జకార్తా, ఫిబ్ర 28

ఉత్తర సుమత్రాలో అమెరికన్ల యజమాన్యములోఉన్న రబ్బరు తోటలన్నింటినీ ఇండొనీషియా ప్రభుత్వము స్వాధీనపరుచుకుంది. ఈతోటల విలువ 7.3 కోట్లు.

ఇంతేకాక ఇండొనీషియాలోని అమెరికా సమాచార కార్యాలయాలన్నీ మూసివేయబడ్డాయి. ఉత్తర సుమత్రాలో అనేక సమావేశాలందు ఇండొనీషియా విదేశాంగమంత్రి డాక్టర్ సుబాందిరియో మాట్లాడుతూ ఇకపై అమెరికా సమాచార కార్యాలయాలే మాత్రమూ ప్రజలభావాలను విపకలుషితం చేయజాలవని తెలుతున్నట్లుతెలుస్తున్నది. ఈకార్యాలయాలు మూసివేయబడినట్లు వార్తలుచదవడంమినహా తమకేమీ తెలియదని అమెరికన్ అధికారులంటున్నారు.

క్రిందటేడు మలేషియాకు అమెరికా మద్దతు ప్రకటించినప్పటినుండి దిగవాసిల్లుతున్న అమెరికా—ఇండొనీషియా సంబంధాలు నిన్నటితో మరి తక్కువ పడ్డాయన్నమాట.

ఇండొనీషియాలో అమెరికా చలనచిత్రాల ప్రదర్శన కూడా నిషేధింపబడింది.

800 వ లీప్జిగ్ ప్రదర్శన ప్రారంభం

లీప్జిగ్, ఫిబ్ర 28

లీప్జిగ్‌లో విశ్వఖ్యాతమైన ప్రదర్శనం నిన్న రష్యాప్రధాని కోసిగిన్ సమక్షంలోను ఇతర తూర్పు జర్మనీ నాయకుల సమక్షంలోను ప్రారంభింపబడింది, ఈసంవత్సరం నిర్వహించబడుతున్న ఈ ప్రదర్శనం 800 వదిగా దాదాపు నందదేశాలనుండి 7 లక్షల మందివచ్చి ఈ ప్రదర్శనాన్ని తిలకిస్తారని ఆశిస్తున్నారు. ఈ ప్రారంభోత్సవానికిహాంగరీ రుమేనియా, బల్గేరియా, చైనా, ఉత్తర కొరియా,మంగోలియా,ఉత్తర వియత్నాం, క్యూబా, అల్బేనియా, యు.ఏ.ఆర్. ఫిన్లండ్ ఘానా, గినీ, ఇండోనీషియా, లెబనాన్, యెమెన్, ఇండియా దేశాల ప్రతినిధులు హాజరైనారు.

ప్రభుత్వ పాలధర హెచ్చింపు

హైదరాబాదు, ఫిబ్రవరి 28

నగరంలోని ప్రయివేటు పాలసరఫరాదారులు విపరీతంగా పాలధరను పెంచివేయడ వల్ల హైదరాబాదులోని పాలసరఫరా పైలట్ పథకం ద్వారా ఎక్కువ పాలను అమ్మవలసిన వత్తిడి ఏర్పడిందని పాలసరఫరా పథకంప్రత్యేకాధికారి తెలియజేశారు. పాలసరఫరా పథకం గ్రామాలనుండి పాలను సేకరించే విషయంలో కూడా యీప్రయివేటు పాలసరఫరాదార్ల ప్రభావము పడింది. అందువల్ల యీపరిస్థితిని తట్టుకునే నిమిత్తం ప్రస్తుతమున్న లీటరు పాలధర రు. 0-82 నుండి రూ. 0-92 కు పెంచడం జరిగింది. ఈ హెచ్చింపు 1-3-65 నుండి అమలులోకి వస్తుంది

దీనికి అనుగుణంగానే గ్రామాలలో కొనుగోలుచేసేపాలధర కూడామార్పు చేయబడింది. అదికూడా మార్చి నుండి అమలులోకి వస్తుంది. స్పెషల్ రూ. 0-94. మొదటిరకం రూ.0-86, రెండు రకం రూ. 0-78, మూడవ రకం పాలు, ఆవుపాలు, 0-70,నాల్గవ రకం రూ. 0-60.

గవర్నరు విరాళం

హైదరాబాద్, ఫిబ్ర 28

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ కడపజిల్లా బద్వేలు తాలూకా కలసపాడు గ్రామములో అగ్నిబాధితుల సహాయకార్థం కమాల నిమిత్తం 8 వేలరూపాయలు విరాళముగా కడప కలెక్టరుకు పంపించారు.

పారిశ్రామిక వివాదం

హైదరాబాదు, ఫిబ్ర 28

సనత్‌నగర్‌లోని హైజనిక్ వర్క్స్ యాజమాన్య వారికి, కార్మికులకు మధ్య తలెత్తిన పారిశ్రామిక వివాదాన్ని తీర్చుటకై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హైదరాబాద్‌లోని కార్మిక న్యాయ స్థానానికి పంపించింది.

రాజభవన్ వార్తలు

హైదరాబాద్, ఫిబ్ర 28

నిన్న ఉదయం ఆంధ్రప్రదేశ్ ఎక్సయిజ్, మద్యనిషేధ సాంస్కృతిక వ్యవహారాల మంత్రి గవర్నర్‌ను కల్సుకున్నారు,

సాయంకాలం హైదరాబాద్‌లోని శిక్షణ సమితి తాలూకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమండలి గౌరవ కార్యదర్శి శ్రీ పి.ఎస్.ఆర్. ఆంజనేయులూ, శ్రీమతి చంద్రమతి దేవి, ఆమె భర్త దంపతులూ శ్రీమతి పొన్నమ్మ ధానుసిళ్ళారు కల్సుకున్నారు.

కార్మిక సంఘాల సమోదు

హైదరాబాద్, ఫిబ్రవరి 28

ఈక్రింద పేర్కొన్న కార్మికసంఘాలను భారత కార్మిక సంఘాల చట్టం క్రింద సమోదు చేశారు: హైదరాబాదు ఇండియన్ ఎక్సిజన్ ఉద్యోగుల సంఘం ఈ సంఘ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులుగా శ్రీయుతులు జి. సంజీవ రెడ్డి, ఎం. ఎల్. ఏ; ఎస్. కృష్ణన్ వ్యవహరిస్తున్నారు.

క్రిమి ఇన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఉద్యోగుల సంఘం, హైదరాబాదు, అధ్యక్షుడు: శ్రీ మహమ్మద్ ఘయాజుద్దీన్, ప్రధాన కార్యదర్శి: శ్రీ కె. జనయ్య.

సనత్‌నగర్ పారిశ్రామిక్ ఇండస్ట్రీస్ పనివారల సంఘం, హైదరాబాదు, అధ్యక్షుడు: శ్రీ టి చెన్నయ్య, ప్రధాన కార్యదర్శి: శ్రీ డి. కృష్ణ.

జాతీయ ఉద్యోగుల సంఘం (ప్రభుత్వ పశువుల క్షేత్రం, జనవాసి) ఆదోని. అధ్యక్షుడు: శ్రీ కె. హనుమంతప్ప, ప్రధాన కార్యదర్శి: శ్రీ ఎ. ఏపలయ్య.

సర్వాపూర్ మునిసిపల్ పనివారల సంఘం. అధ్యక్షుడు: శ్రీ ఆరెవుగంగరాజు, ప్రధానకార్యదర్శి: శ్రీ అకుల అప్పారావు.

సర్వాయాయ టెక్స్‌టైల్స్ సిబ్బంది పనివారల సంఘం, కాకినాడ, అధ్యక్షుడు: శ్రీ ఎం. భావనారాచారి, ప్రధాన కార్యదర్శి: శ్రీ ఎం. చినవీరరాజు.

గ్యాస్‌ఫ్యాక్టరీల పనివారల సంఘం మంగళగిరి. అధ్యక్షుడు: శ్రీ వి. గంగాధరరావు, కార్యదర్శి: శ్రీ ఎన్. సాలొమన్.

షట్టిల్ వర్కర్స్ యూనియన్, జమ్మికుంట, అధ్యక్షుడు శ్రీ జి. సంజీవ రెడ్డి ఎం.ఎల్.ఏ., ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. వైకుంఠం.

సరోజినీదేవి అనుపతి రోడ్డు మూసివేత

హైదరాబాద్, ఫిబ్ర 28

సరోజినీదేవి అనుపతి ట్రాఫిక్ జంక్షన్ నుండి ఆర్మీ మెడికల్ కార్పస్ సెంటర్ (దక్షిణ) అనిల్ నగర్ లైన్స్ మీదుగా రేటిబౌలి జంక్షనుకుపోయే రోడ్డును పరిమాదాలను నివారించే ఉద్దేశముతో చక్కటి రాకపోకల సౌకర్యాన్ని కలిగించే ఉద్దేశముతో పౌరులకు సంబంధించిన బరువు శకటాల ప్రవేశం నిషేధిస్తున్నట్లు జంటనగరాల పోలీసు కమీషనరు ప్రకటించారు.

మత్స్యపారిశ్రామిక సహకార సంఘాల మహాసభ

హైదరాబాద్, ఫిబ్ర 28

మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల సెమినార్ (మహాసభ) బుధవారము మార్చి 3 వ తేదీన పగలు 8-00 గంటలకు హైదరాబాద్ గన్ ఫౌండ్రి (నిజాం కాలేజి ప్రక్కన)కే ద్రంలో-ఆపరేటివ్ యూనియన్ ఆవరణలో జరుగును. మత్స్య శాఖ డైరెక్టరు శ్రీ ఐ. రామమోహనరావు అధ్యక్షత వహిస్తారు. కేంద్ర సహకార సమితి అధ్యక్షుడు శ్రీ కొండాలక్ష్మణ్ ప్రారంభిస్తారు 4 వ తేదీ మధ్యాహ్నం ఊరేగింపు కూడా ఉంటుంది.

నగరంలో నేడు

చెళ్ళపిళ్ళ సర్వతి సభ మహా శివరాత్రి (మార్చి 1, సోమవార) సాయంకాలం 6 గంటలకు నారాయణగూడ వై.ఎం.సి.ఏ.లో శ్రీపాటిల్ మాధవ కర్మ అధ్యక్షతన జరుగుతుంది. ప్రశాలాంధ్రపు వెంకటాచార్యులు ప్రారంభిస్తారు, డాక్టర్ దివాకర్ల వెంకటావధాని ప్రసంగిస్తారు.

ఆఫ్గన్ ప్రధాని స్వదేశ ప్రయాణం

న్యూఢిల్లీ, ఫిబ్ర 28

ఆఫ్గన్ ప్రధాని డా॥ మహ్మద్ యూసుఫ్ ఈ ఉదయం ఇక్కడినుండి కాబూల్ కు తిరిగివెళ్లారు ఆయన పదిదినాలు మన దేశంలో పర్యటించారు. పాలం విమానాశ్రయంలో ఆయనకు ప్రధాని లాల్ బహద్దర్ శాస్త్రి, విదేశాంగ వ్యవహారాలమంత్రి సర్దార్ స్వర్ణ సింగ్, సమాచారమంత్రిణి శ్రీమతి ఇందిరాగాంధి ఇతరఅధికారముఖ్యులు వీడ్కోలిచ్చారు ప్రయాణానికిముందా యన గౌరవ వందనం స్వీకరించారు.

రేపే జెకోస్లొవాక్ ప్రధాని ఢిల్లీకాక

భారతదేశంలో 6 దినాల పర్యటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28

జెకోస్లొవేకియా ప్రధాని జోజెఫ్ వెర్డు, విదేశాంగమంత్రి వాక్లావ్ జెనిడులు మార్చిన 2వ తేదీన ఆరుదినాల భారత పర్యటనకై ఢిల్లీకి వస్తారు. వీరు మార్చి 2వ తేదీన ఢిల్లీ చేరి 7వ తేదీవరకూ ఉంటారు అగ్రా, రాంచి, బెంగుళూర్, బొంబాయి నగరాలు కూడా సందర్శిస్తారు. మార్చినెలలోనే జెకోస్లొవాక్ ప్రధాని ఐక్యఅరబ్ రిపబ్లిక్‌లో కూడా పర్యటిస్తారని తెలుస్తున్నది.

పాతమలక్‌పేటలో మున్సిపల్ పఠనాలయం

రిపెన్యూమంత్రి ప్రారంభోత్సవం

హైదరాబాద్, ఫిబ్ర 28

పాతమలక్‌పేట ప్రాంతంలో 9 వేల రూపాయల ఖర్చుతో నిర్మాణమైన మున్సిపల్ రీడింగ్‌రూంకు 25వ తేదీన రాష్ట్ర రెవెన్యూమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి ప్రారంభోత్సవం జరిపారు. మేయర్ శ్రీ ఎం.ఆర్ శ్యామరావు అధ్యక్షత వహించారు. వార్డు కార్పొరేటర్ శ్రీ బి.ఎం. లాల్ శ్రద్ధాసక్తులను వక్తలు అభినందించారు.

మున్సిపల్ కమిషనర్ శ్రీ అజిత్ సింగ్ కృషివల్ల నగరం నానాటికి అభివృద్ధి చెందుతున్నందుకు మంత్రి ప్రశంసించారు.

